ప్రజాశక్తి

శనివారం 7 డిసెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అమ్మబోతే అడవి !

- ధాన్యం విక్రయానికి అవస్థలు
- ఇప్పటికి 1.65 లక్షల టన్నులు కొనుగోలు
- రూ.331.81 కోట్లు చెల్లింపు
- బియ్యం సేకరణకు ముందుకు రాని ఎఫ్‌సిఐ
- రైస్ మిల్లుల్లో పేరుకుపోతున్న నిల్వలు
- ఇతర జిల్లాలకు రవాణా

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణా జిల్లాలో ధాన్యం సేకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించినా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావడంలేదు. అమ్మబోతే అడవి అన్న చందంగా ధాన్యం రైతుల పరిస్థితి తయారైంది. పంట సాగుకు వ్యవసాయశాఖ సూచించిన కొన్ని రకాల ధాన్యాన్ని, బిపిటిని రైస్ మిల్లర్లు కొనేందుకు నిరాకరించడం సమస్యగా మారింది. బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోవాల్సి వస్తోంది. మరోపక్క ధాన్యం సేకరణ మొదలైనా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) బియ్యం సేకరణను ప్రారంభించకపోవడంతో రైస్ మిల్లులు ధాన్యంతో నిండిపోయాయి. జిల్లాలో అత్యధిక సంఖ్యలో రైస్ మిల్లులున్నా ఇతర జిల్లాలకు ధాన్యాన్ని తరలించాల్సి వస్తోంది.

ఘంటసాల మండలం తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన కాట్రగడ్డ శ్రీనివాస చక్రవర్తి ఎనిమిది ఎకరాల్లో ఎంటియు 1262 రకం వరిని సాగు చేశారు. నవంబర్ 27న వరి కోత కోశాడు. ఇటీవల సంభవించిన తుపానుకు ధాన్యం తడిచి పోతుందని ఆందోళన చెంది ధాన్యం విక్రయానికి అధికారులు, రైస్ మిల్లర్ల చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. 10 రోజులుగా ధాన్యం రైతు వద్దే ఉండిపోయింది. దేవరకోటకు చెందిన రైతు వేమూరి రాజేంద్ర మూడెకరాల్లో ఎంటియు 1121 వేశాడు. తుపాను సమయంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో 100 బస్తాల ధాన్యాన్ని (75 కిలోల చొప్పున) బహిరంగ మార్కెట్లో విక్రయించాడు. 27 శాతం ఉన్న తేమను పరిగణలోకి తీసుకుంటే ఏ గ్రేడ్ ధాన్యానికి బస్తాకు రూ.1566 చొప్పున ఆ రైతుకు అందాలి. కానీ తుపాను హెచ్చరికల నేపథ్యంలో, ఆర్‌ఎస్‌కె ద్వారా కొనుగోళ్లు చేయకపోడంతో రూ.1400కు తెగనమ్ముకోవాల్సి వచ్చింది. దీంతో ఒక్కో బస్తాకు రూ.166 చొప్పున 100 బస్తాలకు రూ.16,600 వరకు నష్టపోయాడు. లంకపల్లికి చెందిన యార్లగడ్డ వెంకట కిరణ్ 20 ఎకరాల్లో బిపిటి 5204 వరి సాగు చేశాడు. సన్నరకం ధాన్యాన్ని ఆన్‌లైన్లో కొనుగోలు చేయడం లేదు. ఈ రకం ధాన్యాన్ని (75 కిలోల బస్తా) ప్రభుత్వం రూ.1740కి కొనుగోలు చేయాలి. గతేడాది నూర్చిన వెంటనే ఈ రకం ధాన్యం బస్తాను రూ.2 వేలకు కొనుగోలు చేశారు. ప్రస్తుతం మార్కెట్లో బస్తా రూ.1450లకు అడుగుతున్నారు. బహిరంగ మార్కెట్లో ఈ తరహా సన్నరకం బియ్యం కిలో రూ.50లకు అమ్ముతున్నారు. 75 కిలోల బిపిటి ధాన్యానికి స్టీం వేసిన 48 కిలోలు బియ్యం వస్తున్నాయి. వస్తున్నాయి. మార్కెట్లో మిల్లర్‌కు రూ.2400కు లభిస్తోంది. జిల్లావ్యాప్తంగా ధాన్యం రైతులు ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించినప్పుడు ఆరుగాలం కష్టించి పండించిన రైతుకన్నా మిల్లర్లు, దళారులు ఎక్కువగా లాభపడుతున్నారు.

మద్దతు ధర నిరాకరిస్తే చర్యలు

సిహెచ్.పద్మాదేవి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్

రైస్ మిల్లర్ల వద్దకు రైతులు వెళ్లాల్సిన అవసరం లేదు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని ఆర్‌ఎస్‌కెల ద్వారా విక్రయించుకోవాలి. మద్దతు ధర నిరాకరించిన రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటున్నాం. పామర్రు ప్రాంతంలోని రైస్ మిల్లును ఈ ఏడాది సేకరణ నుంచి తొలగించాం. మిల్లుల వద్ద నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న కొందరు కస్టోడియన్ ఆఫీసర్లకు నోటీసులిచ్చాం. మిల్లులు ఖాళీ లేని ప్రాంతాల్లోని ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలిస్తున్నాం.

ఇతర జిల్లాలకు ధాన్యం రవాణా

ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ప్రభావం నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు అవస్థలు పడ్డారు. ఈ సీజన్లో వరిని ఎక్కువగా యంత్రాలతో నూర్పిడి చేశారు. జిల్లా వ్యాప్తంగా 2023 డిసెంబర్ ఆరో తేదీ నాటికి 62,050 టన్నుల ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా రైతులు విక్రయించారు. ఈ సీజన్లో ఇప్పటి వరకు 24,216 మంది రైతుల నుండి రూ.362.38 కోట్ల విలువైన లక్షా 65 వేల 98 టన్నుల ధాన్యాన్ని ఆర్‌ఎస్‌కెల ద్వారా కొనుగోలు చేశారు. రైతులకు రూ.331.81 కోట్లు చెల్లించారు. మిల్లుల్లో మరపట్టిన బియ్యాన్ని ఎఫ్‌సిఐ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థల గోడౌన్లకు తరలించాలి. 20 రోజుల క్రితమే సీజన్ మొదలైనా ఎఫ్‌సిఐ వారు బియ్యం సేకరణ ప్రారంభించలేదు. దీంతో బియ్యాన్ని పౌరసరఫరాల (మిగతా 2లో)

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ హక్కుకు భరోసా

- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ హక్కుకు భరోసా కల్పిస్తామని, భూ సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడు గ్రామ సచివాలయం వద్ద స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ఆయన శుక్రవారం రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. సదస్సులో తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. 'మీ భూమి-మీ హక్కు' నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొబిహిషన్) చట్టం-2024ను ప్రవేశపెట్టామని, దీనికి కొనసాగింపుగా జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలనేది తమ లక్ష్యమన్నారు. అనంతరం సదస్సు వద్ద ఏర్పాటుచేసిన ధ్రువీకరణ పత్రాల మంజూరు, గ్రామ రికార్డుల ప్రత్యేక కౌంటర్లను సిసోడియా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఈ సదస్సుల ద్వారా భూ సమస్యలకు ఫుల్‌స్టాప్ (మిగతా 2లో)

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌పి సిసోడియా

అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ దేశాభివద్ధికి కషిచేద్దామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కషి చేయడంతోపాటు మహోన్నతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కలెక్టర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న సిపి రాజశేఖరబాబు

ఘనంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ : హోంగార్డుల 62వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా హోంగార్డ్‌లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పెరేడ్ కమాండర్ హోంగార్డ్ 116 ఎన్.సాయి కుమార్ నేతత్వంలో పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లడుతూ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 998 మంది హోంగార్డులు వివిధ విభాగాల్లో పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అనంతరం 2025లో ఉద్యోగ విరమణ చేయనున్న హోంగార్డులకు శాలువా కప్పి సత్కరించారు. హోంగార్డ్స్ తరుపున కమాండెట్ టి.ఆనంద బాబు, డిఎస్‌పి కె.వి.ఎస్. ఎన్.పరమేశ్వర రావు, ఆర్‌ఐ సుధాకర్ రెడ్డి తదితరులు సిపిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమీ షాలి, ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, కష్ణమూర్తి నాయుడు , ఎస్.వి.డి.ప్రసాద్, ఎడిసిపిలు జి.రామకష్ణ, ఎసిపిలు, సుమారు 300 హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం రైతుల సమస్యలు పరిష్కరించండి

- ఎపి కౌలు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : వల్లూరుపాలెం వచ్చిన పామర్రు ఎంఎల్‌ఎ వర్ల కుమార్ రాజాకు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ధాన్యం రైతుల సమస్యలను వివరించారు. ధాన్యం పండించిన రైతు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడని, ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని ఎంఎల్‌ఎను కోరారు. ఈ సందర్భంగా హరిబాబు మీడియాతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతన ఉండడంలేదని విమర్శించారు. మంత్రి నాదెండ్ల ఇటీవల జిల్లాలో పర్యటించినప్పుడు 25 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొంటామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆచరణలో అధికారులు 18, 19 శాతం తేమ ఉన్నా కొనడంలేదన్నారు. ఆర్‌ఎస్‌కె అధికారులు మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు, ఆర్‌ఎస్‌కె అధికారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. మద్దతు ధర రూ.1740 చెల్లించాల్సి ఉండగా, రూ.1400, రూ.1500, రూ.1600 మాత్రమే రైతులకు దక్కుతున్నాయని వివరించారు. కొన్ని ఆర్‌ఎస్‌కెల్లో గోనె సంచులు, లారీలు అందుబాటులో లేవని చెప్పి రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.

ఎంఎల్‌ఎ కుమార్ రాజాతో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

ఆర్‌ఎస్‌కె అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి : పామర్రు ఎంఎల్‌ఎ కుమార్ రాజా

రైతులకు అధికారులు అన్నివేళలా అందుబాటులో ఉండాలని పామర్రు ఎంఎల్‌ఎ వర్ల కుమార్ రాజా అన్నారు. తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి ధాన్యం రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎంఎల్‌ఎ రాజా మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొంటుందని తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా నియోజకవర్గంలో తిరిగి ధాన్యాన్ని పరిశీలించారని గుర్తుచేశారు. మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చిన విషయాన్ని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షాన నిలబడి, అధికారులకు దిశా నిర్దేశం చేసి సకాలంలో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం చుట్టూ వేసిన నేమ్ బోర్డులు

అంబేద్కర్ విగ్రహం పట్ల నిర్లక్ష్యం

విగ్రహం వద్దకు వెళ్లాలంటే అవస్థలు పడాల్సిందే !

ప్రజాశక్తి - విజయవాడ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసేందుకు వెళ్లిన వారు అక్కడి దుస్థితిని చూసి అవాక్కయ్యారు. ఈ దృశ్యం విజయవాడ ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సమీపంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలు ఆవరణలో చోటుచేసుకుంది. అనుమతుల్లేకుండా నగరంలో వివిధ దుకాణాలకు ఏర్పాటు చేసిన, ట్రాఫిక్‌కు, ప్రజలకు అడ్డంకిగా ఉన్న నేమ్ బోర్డులను తొలగించిన నగర పాలక సంస్థ అధికారులు వాటిని గవర్నమెంట్ ప్రెస్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం చుట్టూ చెల్లాచెదురుగా వేశారు. కమ్యూనిటీ హాలు ఆవరణను అభివృద్ధి చేయకపోగా, నెలల తరబడి వాటిని అక్కడే ఉంచడంతో చెత్తాచెదారం పేరుకుపోయి విగ్రహం వద్దకు వెళ్లేందుకు దారిలేకుండా పోయింది. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసేందుకు కొందరు అక్కడికి వెళ్లారు. అయితే విగ్రహం వద్దకు వెళ్లేందుకు అవస్థలు పడాల్సి వచ్చింది. నేమ్ బోర్డులు కాళ్లకు గుచ్చుకునేలా ప్రమాదకరంగా ఉండడంతో వాటిని కొద్దిగా పక్కకుతీసి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు వాటిని అక్కడి నుండి తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ హక్కుకు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పడుతుందన్నారు. పిటిషన్లను ఆర్‌టిజిఎస్ గ్రీవెన్స్ పోర్టల్‌లో ప్రత్యేకంగా రూపొందించిన విండోలో నమోదు చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వేదికగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి జి.ఉమామహేశ్వరరావు, సర్పంచ్ కె.శ్రీనివాసరావు, తహసీల్దార్ పి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Tag Begum Syed W/o. Syed Mahbubsubani (old name) H.No.20-169, Santhi Nagar, Nadim Tiruvuru, Tiruvuru Mandal, NTR District ,Andhra Pradesh My Name has been changed to **Syed Taj Begum,W/o. Syed Mahbubsubani (New name)** .Hereafter my name is known as **Syed Taj Begum, W/o. Syed Mahbubsubani**

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.13/2023 in O. S. No. 14/2019

Between:-

కన్నేటి లక్ష్మీ రాజా ... Decree Holder

మరియు

వడ్లమూడి అప్పమ్మ వగైరా

... Judgement Debtors

పై నెంబరు EP నందు Decree holder డిక్రీ బాకీ వసూలు నిమిత్తము ఈ దిగువ షెడ్యూలు దాఖల అటాచ్ మెంట్ ఆస్తి ని పై కోర్టు వారి ఎదుట ది.30-12-2024వ తేదీన ఉదయం గం.10.30 ని. లకు మ్నొదలుకొని వేలం జరుపబడును. ఎవరైన పాడదలచిన వారు పైన తెలుపబడిన శ్రీ కోర్టు వారి ఎదుట పైన ఉదహరించిన తేదీన హాజరు అయి పాడుకొననచ్చును. కావున తెలియ జేయటమైనది. వేలం జరుగుచున్న షెడ్యూల దాఖల ఆస్తి వివరాలు.

షెడ్యూలు:ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, మేడిపాలెం రెవెన్యూ గ్రామం పరిధిలో ఉన్న ఆర్.ఎస్.నెం.13/1నందు య. 1-60 సెంట్లు శేరి మేరక భూమి ఈ క్రింది హద్దుల మధ్య ఉన్నది.

తూర్పు:-రామమూర్తి గారి భూమి దక్షిణం:బండారు వెంకట్రావు గారి భూమి పడమర: రాకపల్లి పద్మావతి గారి భూమి ఉత్తరం:మహంకాళి ప్రసాదు గారి భూమి

DHR కిమత్తు ధర :రూ.10,00,000/-

అమీనా ధర : రూ. 10,00,000/-

వేలం తేది :ది.30.12.2024

తదుపరి విచారణ:06.01.2025.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

నందిగామ ఇట్లు

ది. 06-12-2024 **బండి మల్లి ఖార్జునరావు,**

న్యాయవాది, సెల్..9908974799

బడుగుల అభ్యున్నతికి పోరాడిన అంబేద్కర్

వర్ధంతి సభల్లో పలువురు నేతల నివాళి

తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఉప్పులేటి దేవీప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ : భారతరత్న, సాంఘిక విప్లవ జ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శు క్రవారం పలుచోట్ల ఆయన విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నగరంలోని కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి అఖిల భారత మాల సంఘాల జెఎసి చైర్మన్, ఆదాయ పన్ను శాఖ రిటైర్డ్ కమిషనర్ (ఐఆర్ఎస్) డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్, ఇండియన్ అంబేద్కర్ సొసైటీ (ఐఎసి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి దేవీ ప్రసాద్, మహిళా నాయకురాలు మంచా నాగమల్లేశ్వరి తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రాష్ట్ర నాయకులు టి.వెంకటేష్, యు.ఎ.నేతాజీ, డాక్టర్ రామకృష్ణ, రిటైర్డ్ ఎజి దాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని యలమంచిలి కాంప్లెక్స్ ఆవరణలో జనహిత వేదిక ఆధ్వర్యాన అంబేద్కర్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జనహిత వేదిక అధ్యక్షులు యు.ఎ.నేతాజీ అధ్యక్షతన జరిగిన సభలో ఐఎసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్, రిటైర్డ్ డిటిసి సిహెచ్.ప్రతాప్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభలో నాయకులు గుర్నాథం, పున్నయ్య, నత్తా శ్రీరామ్మూర్తి, ఎ.రాములు, వెంకటరావు, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ అంకయ్య బాబు, పి.వెంకటేశ్వరరావు, శివ, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు. ముత్యాలంపాడులో అంబేద్కర్ కాలనీ యూత్ ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ల రాజేష్, తిరువీధి సుబ్బారావు

యలమంచిలి కాంప్లెక్స్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డాక్టర్ యు.తారక ప్రసాద్, యు.ఎ.నేతాజీ

ముత్యాలంపాడులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రాజేష్, కిరణ్ కుమార్, సురేష్, నాగరాజు

అమ్మబోతే అడవి...

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ గోడౌన్లకు మాత్రమే రవాణా చేయాల్సి వస్తోంది. జిల్లాలోని 155 రైస్‌మిల్లుల్లో ఎక్కువ మొత్తంలో బియ్యం నిల్వలు పేరుకుపోయాయి. దీంతో సేకరించిన ధాన్యం నిల్వ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఆర్‌ఎస్‌కెల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లాకు 10,153 టన్నులు, తూర్పు గోదావరికి 5,128, ఏలూరు కు 1,135, కోనసీమకు 1324, ఎన్‌టిఆర్‌కు2,496 టన్నుల చొప్పున 20,235 టన్నులు తరలించారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం నెల్లూరు, ఒంగోలు, బాపట్ల, గుం టూరు జిల్లాలకు తరలించేం దుకు అధికార యం త్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై రవాణా ఛార్జీల భారం అదనంగా పడుతోంది.

SRI SIDDHARTHA B.Ed. COLLEGE

(Non Minority & Unaided Institution)

(Sponsored By sri Siddhartha Educational society)

(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)

Vissannapeta, NTR (Dist), A.P. Ph: 9848153709,9490286616.

ADMISSION NOTIFICATION

"B" Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under "B" Category and leftover Convenor quota seats for the academic year 2023-2024 for the following methodologies. College intake 50 seats.

1) Mathematics. 2) Physical Science. 3) Biological Science.
4) Social Sciences. 5) English.

Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from 08-12-2024 to 13-12-2024.The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on13-12-2024. Publication of Merit List: 13-12-2024, at 5.00 PM.

Vissannapeta
07 -12-2024 Sd./- SECRETARY & CORRESPONDENT.

ST.THOMAS COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution) (Sponsored By ST.Thomas Educational society)

(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)

TIRUVURU- NTR DISTRICT,A.P.-521235, Ph.No: 8096108057

ADMISSION NOTIFICATION

"B" Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under "B" Category and leftover Convenor quota seats for the academic year 2024-2025 for the following methodologies. College intake 100 seats. 1)Mathematics. 2)Physical Science. 3)Biological Science. 4) Social Sciences. 5) English.

Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from 08-12-2024 to 13-12-2024.The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on 13-12-2024.Publication of Merit List: 13-12-2024.At 5pm

Tiruvuru
07 -12-2024 Sd./- SECRETARY & CORRESPONDENT.

PRATIBHA COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)

(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)

TIRUVURU- NTR DISTRICT-521235, Ph.No: 9885089911.

Website:www.prathibhaeducation.com

ADMISSION NOTIFICATION

Applications are invited from eligible candidates for admission into B.Ed. Course (Regular) under "B" category and also for spot admissions under category "A" for the left-over seats in the convener quota for the academic year 2024-2025 for the following methodologies: -1) Mathematics.
2) Physical sciences, 3) Biological science. (4) Social Studies (5) English.

Application forms can be obtained from the Office of the Principal between 10.00 AM and 4.00 PM on all working days from 07-12-2024 to 10-12-2024. All filled-in application forms shall reach the office of the principal by post/person on or before 4.30 PM on 10-12-2024.

Contact No:9885089911

PRABHAS COLLEGE OF EDUCATION

(Recognized by NCTE, Permitted by Govt. of A.P. & Affiliated to Krishna University)

3rd Line, Kedareswarapet, Vijayawada-520 003. Ph.0866 2533339, Cell:9440157676

Applications are invited from the eligible candidates for Admission into B.Ed course in 'Spot' (under Convener Quota) and Category-B seats for 2024-25 in Social Studies, Biological Sciences, Mathematics, English and Physical Sciences.

*Applications are available in our office.

Last Date for the receipt of Applications: 13-12-2024

SECRETARY & CORRESPONDENT

తిరువూరు నగర పంచాయతీ

ఆర్.ఓ.సి నెం.679/2016/ఇ1, **టెండరు నోటీసు** **తేది 05-12-2024.**

తిరువూరు నగర పంచాయతీ నందు సాధారణ నిధుల నుండి సి.సి రోడ్లు నిర్మాణము, Pot Holes పూడ్చు పనులు, కొత్త ఎల్.ఇ.డి స్ట్రీట్ లైట్లు కొనుగోలు మరియు కట్లేరు స్కీము వద్ద పైపులైను నిర్మాణము చేయుటకు టెండర్లు పిలువడమైనది.

Pot Holes పూడ్చు పనులు:- 1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 06-12-2024, ఉదయం గం 11:00
2) బిడ్ స్వీకరణకు అఖరి తేది : 09-12-2024, సాయంత్రం గం 4:00

ఎల్.ఇ.డి స్ట్రీట్ లైట్లు కొనుగోలు:- 1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 06-12-2024, ఉదయం గం 11:00
2) బిడ్ స్వీకరణకు అఖరి తేది : 12-12-2024, సాయంత్రం గం 4:00

సి.సి రోడ్లు మరియు కట్లేరు స్కీము వద్ద పైపులైను నిర్మాణము :
1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 07-12-2024, సాయంత్రం గం 4:00
2) బిడ్ స్వీకరణకు అఖరి తేది : 21-12-2024, సాయంత్రం గం 4:00

కావున పై పనుల పూర్తి వివరములకు మరియు www.tender.apeprocurement.gov.in చూడవచ్చును. అని తెలియజేయడమైనది.

సం/- కమీషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

గ్రామ పంచాయితీ కార్యాలయము, కంకిపాడు

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. 193/2024-25 **ది.06.12.2024**

కంకిపాడు మండలం,కంకిపాడు గ్రామపంచాయితీ పరిధిలో వీధి కుక్కలను పట్టుకొని నిపుణులైన పశు వైద్యులచే స్టెరిలైజేషన్ ఆపరేషన్ చేసి తదుపరి పోస్ట్ ఆపరేషన్ కేర్ జాగ్రత్తలు తీసుకొని గ్రామానికి దూరంగా వదిలివేయు పనులు చేయుటకు బహిరంగ సీల్డ్ టెండర్లు ఆహ్వానించటమైనది.సదరు టెండరు ప్రక్రియలో పాల్గొనువారు

- జంతు సంక్షేమ బోర్డ్ అఫ్ ఇండియా (AWBI) వారిచే గుర్తింపు పొంది ఉండాలి.
- కుక్కలకు ప్రాణహాని జరగకుండా జాగ్రత్త వహించవలెను.
- GOMS No.693 Dated.29.12.2020 నిబంధనల మేరకు పనిచేయవలసి ఉండును.
- కుక్కకు ఒక్కింటికి రేటు ప్రభుత్వం నియమించిన రేటుకు మించి ఉండరాదు.
- ఇతర షరతుల మరియు నిబంధనల కొరకు పంచాయితీ కార్యాలయ పని వేళల యందు సంప్రదించవచ్చును.

టెండర్లు స్వీకరించు తేది : 12-12-2024 గురువారం మధ్యాహ్నం 2 గం॥ల నుండి 4 గం॥ల వరకు

గమనిక :- టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

సం/- ఎం.సాంబశివరావు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కంకిపాడు.

SATYA COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)

(Sponsored By sri sai satya Educational service society)

(Recognised by NCTE. SRC, Approved Govt.of A.P., Affiliated to Krishna University)

TIRUVURU- NTR Dist, A.P. - 521235,

Ph.No: 08673-251898, 9908444125,9912264678.

ADMISSION NOTIFICATION

"B" Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under "B" Category and left over Convenor quota seats for the academic year 2024-2025 for the following methodologies. College intake 100 seats.

1) Mathematics. 2) Physical Science. 3) Biological Science.
4) Social Sciences 5) English.

Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM on all working days from 08-12-2024 to 13-12-2024.The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on 13-12-2024. Publication of Merit List: 13-12-2024, at 5.00 PM.

Tiruvuru
07 -12-2024 Sd./- SECRETARY & CORRESPONDENT.

రెవెన్యూ సదస్సుల్లో అర్జీల వెల్లువ

ఘంటసాల మండలంలో అర్జీలు అందిస్తున్న దృశ్యం

నాగాయలంక మండలంలో అర్జీలు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు శాశ్వత పరిష్కార వేదికలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పులిగడ్డ బ్రిడ్జి నిర్మాణ సమయంలో పునరావాస కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ స్థలాల్లో గహాలు నిర్మించుకొని జీవిస్తున్న వారందరికీ స్థలాల క్రమబద్ధీకరించి పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి పద్మావతి, తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : జగనన్న కాలనీ అభివద్ధి చేయాలని, సిపిఎం మండల నాయకులు కడవకొల్లు రామరాజు కోరారు. శుక్రవారం మండలంలోని పెద్ద ఆవుటపల్లి లో జరిగిన రెవెన్యూ సదస్సు లో గ్రామంలో ఉన్న భూ సమస్యలను వివరిస్తూ రెవెన్యూ సదస్సు ప్రత్యేక అధికారిణికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ గ్రామం లో జగనన్న కాలనీ అభివద్ధి కి ఆమడ దూరంలో ఉందని తక్షణమే అభివద్ధి చేయాలని కోరారు. గ్రామంలో ఉన్న సీలింగ్ భూమి వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ నివేశన స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడవకొల్లు సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నాగాయలంక** : నాగాయలంక పరిధిలోని రి సర్వే నెంబర్ 90లోని య.1.38 సెంట్ల నివాస గహాల భూమిని దేవాదాయ ధర్మాదాయ శాఖ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి లకనం నాగాంజనేయులు నాగాయలంక గ్రామ పంచాయితీ తలశిల వెంకట నరసింహారావు, మత్స్యకార సంఘ అధ్యక్షుడు కర్రి కష్ణమూర్తిలతో కలసి శుక్రవారం నాగాయలంక లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో అర్జీ ఇచ్చారు. వీరితో పాటుగా బీసీ నాయకులు నాగిడి తాతారావు, కొక్కిలిగడ్డ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులను వినియోగించు కోవాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం బాపులపాడు మండలంలోని బాపులపాడు గ్రామం , విజయవాడ రూరల్ మండలం గూడవల్లి గ్రామం నందు రెవిన్యూ సదస్సులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కష్ణ డిపివో జె.అరుణ, బాపుల పాడు మండల తహశీల్దార్ నాగభూషణం, విజయవాడ రూరల్ తహశీల్దార్ సుగుణ, ఎంపిడివో విగ్గిన్స్ , నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, సర్పంచ్ కమలాబాయి, దయాల రాజేశ్వరరావు, దుట్టా శ్రీమన్నారాయణ పాల్గొన్నారు .**ప్రజాశక్తి-గూడూరు** : గూడూరు మండలం ఆకులమన్నాడు, కప్పలదొడ్డి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో మొత్తం 17 భూ సంబంధిత సమస్యల కొరకు అర్జీలను స్వీకరించి 45 రోజులలో వాటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని మండల తహసిల్దార్ డి రాజ్యలక్ష్మి తెలిపారు. .ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎండీ హాజీ బేగ్, గ్రామ సర్పంచ్ ఎండి రఫీ , పిండి వెంకన్న, సిరివెళ్ల సుబ్రహ్మణ్యం, పుప్పాల రాంబాబు ,ఆర్ఐ టీ రాధ, సర్వేయర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

22ఏ సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధి లోని యండకుదురులోని గయ్యాళు భూములుగా ఉన్న 22ఏ నిషేధిత భూములను జాబితా నుంచి తొలగించాలని రైతులు అధికారులను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని యండకుదురు గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సుమారు 284 ఎకరాల భూములను 1970 సంవత్సరం నుంచి మా తాతలు, మా తండ్రులు, తాము సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించి మా భూములు రిజిస్ట్రేషన్లు అయ్యేలా ఉత్తర్వులు ఇప్పించాలని వేడుకున్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : ప్రభుత్వం ధాన్యం సేకరించడంలో విఫలమైందని గ్రామ రైతులు రెవిన్యూ గ్రామ సభలో ఎమ్మెల్యే రాము దృష్టికి తెచ్చారు. మండలంలోని చంద్రాలలో రెవెన్యూ సదస్సును గుడివాడ ఎమ్మెల్యే రాము శుక్రవారం ప్రారంభించారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల ప్రత్యేక అధికారి చిరంజీవి, గుడివాడ ఆర్డిఓ బాల సుబ్రహ్మణ్యం, గుడ్లవల్లేరు తాసిల్దార్ లోకరాజు, గుడ్లవల్లేరు ఎంపీడీవో సారథి,చంద్రాల గ్రామ సర్పంచ్ అర్జున రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : ఈ నెల 30వ తేదీ వరకు తోట్లవల్లూరు మండలంలోని 16 గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిస్టిక్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేష్ కోరారు. శుక్రవారం యాకమూరు గ్రామంలో తాసిల్దార్ కుసుమకుమారి అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన మీ భూమి మీకోసం రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి 150 రకాల సర్వీసులను ఉచితంగా అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. గ్రామ ప్రముఖులు గాదె సురేందర్ రెడ్డి విఆర్ఓ మహమ్మద్ అక్బర్ భాష, కార్యదర్శి నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- చల్లపల్లి** : రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లి గ్రామ పంచాయతీలో రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సదస్సులో జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆర్.సీ.అనంత కుమార్, ఎంపీపీ కోట విజయ రాధిక, తహసీల్దార్ వనజాక్షి, ఎంపీడీఓ డాక్టర్ అనగాని వెంకటరమణ, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఆర్ఐ కష్ణమోహన్, ఏవో జీ.సాయిసింధు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి పెడన** : మండల పరిధిలోని జింజేరు సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కష్ణ ప్రసాద్, ఆర్డిఓ స్వాతితో పాటు పలువురు హాజరయ్యారు. సచివాలయ పరిధిలోని జింజరు, జింజరు గౌడ్ పాలెం, అచ్చయ్యవారిపాలెం, కే జింజేరు గ్రామాల నుంచి వందలాదిమంది ప్రజలు తమ సమస్యలతో పాటు అర్జీలను దాఖలు చేసుకునేందుకు సమావేశ కార్యక్రమం వచ్చారు. అయితే సచివాలయ ప్రాంగణంలో కేవలం ఒక్క షామియానా అతి తక్కువ సంఖ్యలో కుర్చీలు మాత్రమే వేయడంతో అక్కడ సమావేశానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సదస్సులో 42 మంది తమ అర్జీలను సమర్పించినట్లు ఇంచార్జ్ ఆర్ ఐ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ తహసిల్దార్ కూనపు రెడ్డి అనిల్ కుమార్, ఇన్చార్జ ఎంపీడీవో మద్దాలి జయరాం పాల్గొన్నారు.

అర్జీలదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సాయిపురంలో సదస్సును పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం ఉయ్యూరు మండలం సాయిపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరు పరిశీలించారు. గ్రామంలో ఏఏ సమస్యలపై అర్జీలు వస్తున్నాయి, వాటిని ఆన్లైన్ చేశారా లేదా, అర్జీదారులకు ఫిజికల్ రసీదు ఇచ్చారా లేదా కలెక్టర్ ఆరా తీశారు. రెవెన్యూ సదస్సు గురించి ముందుగా గ్రామంలో కరపత్రాల ద్వారా తెలియజేశారా లేదా కూడా పరిశీలించారు. గ్రామంలో ధాన్యం సేకరణ విషయంలో రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాయి పురం గ్రామం వద్ద ధాన్యం ఆరబెట్టిన రైతులతో మాట్లాడి ధాన్యం సేకరణలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉయ్యూరు తాసిల్దార్ సురేష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

బాపులపాడు మండలంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ



ఉంగుటూరు మండలంలో అర్జీ అందిస్తున్న దృశ్యం

275 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి పారిశ్రామికవాడ ఏరియాలో ఓగూడెంలో అక్రమంగా నిల్వ చేసిన చేసిన రేషన్ బియ్యాన్ని గురువారం అర్ధరాత్రి గన్నవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గన్నవరం సీఐ బి.వి శివప్రసాద్ ఆధ్వర్యంలో దాడి జరిగింది. పేదలకు అందాల్సిన పిడిఎస్ బియ్యాన్ని కొంతమంది అక్రమార్కులు ధనార్జన మోజులో తమ స్వార్థం కోసం పక్కదారి పట్టిస్తున్నారన్న సమాచారంపై సిబ్బందితో కలిసి గన్నవరం లోని సూరంపల్లి పారిశ్రామిక వాడలోని ఓ గోడౌన్ పై దాడి చేసినట్లు చెప్పారు. అక్రమ రవాణా చేయుటకు, ఒక్కొక్క బ్యాగులో 50 కేజిల చొప్పున మొత్తం 550 బస్తాల పిడిఎస్ బియ్యం ఉండటానికి గుర్తించారు. ప్రభుత్వం పిడిఎస్ బియ్యాన్ని సరఫరా చేయు గోనె సంచులు 366 , ఒక మినీ వ్యాన్ ను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు చేశారు.

వంశీ అనుచరులు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి కేసులో మరో 11 మందిని శుక్రవారం పోలీసుల అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో.. మేచినేని బాబు, రాజా, కొలుసు కిరణ్, తిరుమల శెట్టి రాజేష్, మద్దాల అజయ్, రవి వర్మ, జార్జ్ గండికోట నాగరాజు, మట్ట అనిల్, కాంతారావు, సొంగా నరేంద్ర ఉన్నారు. వీరిని కంకిపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడ స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. టిడిపి కార్యాలయం పై దాడి కేసులో మొత్తం 71 మందిని ఇప్పటికే నిందితులుగా చేర్చారు. కొత్తగా 11 మంది పేర్లు యాడ్ చేశారు. ఇంకా మరికొన్ని పేర్లు ఉన్నాయని ప్రచారంలో ఉంది. దీంతో కొంతమంది వైసీపీ నాయకులు భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

ధాన్యం కొనుగోళ్లు పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సూచన మేరకు మోపిదేవి మండలంలోని గ్రామాల్లో విస్తత పర్యటనలో ధాన్యం కొనుగోళ్లు పరిశీలించారు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రైతులతో, సిబ్బందితో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటాపురం ఆర్.ఎస్.కే వద్ద వెంకట్రామ్ మీడియాతో మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగేలా శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : పేదవారికి సైతం మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. అనా రోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న ఆరుగురికి రూ.20,42,634 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శుక్రవారం అందచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఉయ్యూరు మాజీ చైర్మన్ ఖుద్దూస్, కౌన్సిలర్లు పల్యాల శ్రీనివాస్, పరిమి సలోమిసంతోషి, పార్టీ నాయకు లు రాజులపాటి ఫణి, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

'విద్యావికాస్'కు జాతీయస్థాయి అవార్డు

ప్రజాశక్తి - గుడివాడ : జాతీయ స్థాయి ఉత్తమ విద్యాసంస్థ అవార్డు ట్రైల్ బ్లేజర్ అవార్డును హైదరాబాద్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందుకున్నట్లు విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో సుమారు ఐదు దశాబ్దాలుగా గుడివాడ, గుడ్లవల్లేరు పరిసర ప్రాంతాలలో కామర్స్ లెక్చరర్ ఎం.ఎస్.ఆర్గా సుపరిచితులైన ముప్పాళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో గత 33 సంవత్సరాలుగా గుడివాడలో ఉన్నత విద్యా సంస్థగా విద్యావికాస్ పేరును సొంతం చేసుకుందన్నారు. విద్యావికాస్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ ట్రైల్ బ్లేజర్ అవార్డును దక్కించుకుదన్నారు.

హోంగార్డుల సేవలు మరువలేనివి : ఎస్పి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : 62వ హెూంగార్డ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ పేరెడ్ మైదానంలో హెూంగార్డ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ముఖ్యఅతిథిగా హాజరయి, పెరేడ్ కమాండర్చే గౌరవ వందనం స్వీకరించి ప్రత్యేక వాహనంలో ఎస్పీ ప్లటున్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హోంగార్డుల సేవలు మరువలేనివన్నారు. అనంతరం ఏఆర్ పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన ఆటల పోటీలలో వివిధ రకాల క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూమ్ గార్డ్స్కు బహుమతులను అందజేశారు. అనంతరం ఎస్పీ హెూం గార్డ్స్ ర్యాలీ ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

మాట్లాడుతున్న వెస్ట్ తహశీల్ధార్ ఇంతియాజ్ పాషా

రెవెన్యూ సదస్సుకు ప్రజా స్పందన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజా ప్రభుత్వంలో తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు రెవెన్యూ అధికారులు చెప్పారు. శుక్రవారం భవానీపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుకు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజలు పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ రెవెన్యూ సదస్సుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఇళ్లు, ఇళ్లస్థలాల కోసం అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో స్పెషల్ ఆఫీసర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్, విజయవాడ పశ్చిమ తహసీల్దార్ ఎస్.కె ఇంతియాజ్ పాషా, డిప్యూటీ తహశీల్దార్ డి.రిబ్కా రాణి, రీ సర్వే డిటి పి.విజయ లక్ష్మి, పలువురు అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. సదస్సులో తొలుత ముఖ్య మంత్రి సందేశం చదివి వినిపించారు. మండల పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాలు చదివి వినిపించారు. 22ఎ జాబితా, చుక్కల భూముల అభ్యంతరాలు స్వీకరించారు.

భవిష్యత్తంతా 'డేటా'దే

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాబోయే కాలం, సమాజం పూర్తిగా 'డేటా' మీద ఆధారపడి ఉంటాయని, డేటా అనలిటిక్స్, డేటా మైగ్రేషన్, క్లౌడ్ ఇంటిగ్రేషన్ అంశాలు సమాజాన్ని శాసించే స్థితి చేరుకుంటాయని ప్రముఖ టెక్ లీడ్, మాస్ మ్యూచువల్ ఇండియా అధినేత శ్రవణ్ రామ్ అన్నారు. కెబిఎన్ కళాశాల కంప్యూటర్ విభాగం ఆధ్వర్యాన శుక్రవారం కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రవణ్ మాట్లాడుతూ డేటా వనరుల నుంచి సమాచారాన్ని పొందడం, శక్తివంతమైన డేటా ట్రాన్స్ఫర్మేషన్, డేటా ఇన్ సైట్ వంటి అంశాలను సష్టించడానికి ఉపయోగించే అత్యాధునిక సాఫ్ట్ వేర్ ఇన్ఫర్మాటికా గురించి వివరించారు. మొబైల్ అప్లికేషన్లు, వెబ్ అప్లికేషన్లు అత్యంత వేగంగా, సమగ్రంగా, ఆధునికంగా తయారుచేసే సాఫ్ట్ వేర్ ప్రోగ్రామ్స్ గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ట్రెండింగ్ టెక్నాలజీ మీద తమ విద్యార్థుల కోసం వర్క్ షాపులు, డెమోలు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి డాక్టర్ వి.టి.రామ్ పవన్, పి.జి డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్ పాల్గొన్నారు.

బంగారయ్యకొట్టు సెంటర్ వద్ద డివైడర్‌లో నడకదారి ఇవ్వాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 48వ డివిజన్ బంగారయ్య కొట్టు సెంటర్ వద్ద మెయిన్ రోడ్డుపై మధ్యలో ఉన్న డివైడర్‌ను మూడు అడుగుల మేర ప్రజల రాకపోకలకు అనువుగా కటింగ్ చేయించాలని టిడిపి నాయకులు ఎంఎస్. బేగ్‌కు 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఒక వినతిపత్రం అందజేశారు. శుక్రవారం డివైడర్ ప్రాంతాన్ని ఎమ్మెస్ బేగ్ పరిశీలించారు. బేగ్‌తో రమణ మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ప్రజలు మెయిన్ రోడ్డును దాటేందుకు వీలుగా మూడు అడుగుల మేర మెట్టుతో కూడిన డివైడర్ కటింగును స్థానికులు కోరుతున్నారని చెప్పారు. రోడ్డుపై అవతల వైపున ఉన్న బస్ స్టాప్‌నకు ప్రజల రాకపోకలకు వీలుగా ఈ సదుపాయం కల్పించాలని కోరారు. దీనిపై ఎంఎస్. బేగ్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాంతంలో డివైడర్ కటింగ్‌నకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, బూర కనకారావు, 48వ డివిజన్ టిడిపి నాయకులు ఉప్పుడి రాము, ఎస్కె.నాగూర్, పిళ్లా వెంకన్న, చొక్కర అప్పారావు, ఎస్.కె.నూర్మి, ఎస్కె.సుభాని, వి.చిన్నా, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌లో దారి ఇవ్వాలని బేగ్‌కు వినతిపత్రం ఇస్తున్న రమణ, స్థానికులు

మున్సిపల్ కార్మికుల బకాయి వేతనాలివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆప్కాస్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని రాజీవ్ నగర్‌లోని మున్సిపల్ మస్టర్ పాయింట్ వద్ద నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్ మాట్లాడుతూ సకాలంలో కార్మికులకు వేతనాలు ఇవ్వనందున వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా వేతనాలు మంజూరు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత నెల జీతం ఆరో తేదీ దాటినా వేయలేదన్నారు. దీని వల్ల కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఒక పక్క కరెంటు ఛార్జీలు పెరిగి ఇంకో పక్కన నెలవారి అద్దెలు, ఇఎంఐలు, స్కూల్ పిల్లల ఫీజులు, ఇంట్లో నిత్యావసర వస్తువుల సరుకులు, ఏరకంగా కొనాలని ఆవేదన చెందుతున్నారని అన్నారు. కార్మికులు ఎలా తిని బతకాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నగర వ్యాప్తంగా అన్ని సెక్షన్ల విభాగాల్లో కార్మికులు నిరసన తెలిపారన్నారు. జీతాలు వేయని పక్షంలో కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర జీతాల కోసం కార్మికులు ఆందోళనకు సిద్ధపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, సీత, సుగుణ, ఉమా, స్థానిక మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవి టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మ తులలో భాగంగా కింద తెలియ పరచిన ప్రాంతాల్లో ఈనెల 7వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు (3 గంటలు) పాటు భవానీ పురంలోని టీచర్స్ కాలనీ, హెచ్ఐజి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ పి.రవీంద్రబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

కాపు రిజర్వేషన్లు అమలుచేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈడబ్ల్యుఎస్ కోటాలో కాపులకు కల్పించిన రిజర్వేషన్ అమలు చేయాలని ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో తీర్మానం చేయాలన్నారు. అగ్రకుల పేదల్లో కాపులు అధిక శాతం పేదరికం అట్టడుగున ఉన్నారన్నారు. చదువుల్లో, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కాపులకు కల్పించాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం వారు పునరాలోచన చేసి కాపులకు న్యాయం చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - తిరువూరు : అనుమతులు లేకుండా తిరువూరు మండలంలోని గానుగపాడు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

ముగ్గురు బైండోవర్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలో రెడ్డిగూడెం మండలం తహశీల్దార్ ఎదుట పాత సారా కేసుల్లో ముగ్గురు ముద్దాయిలకు బైండోవర్ విధించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. భూక్యా సాయి బాబు (అన్నేరావుపేట) కోమటి గోపయ్య (ముచ్చిన పల్లి) తన్నీరు శ్రీను (ఓబుళాపురం)ను బైండ్ ఓవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పలుచోట్ల అంబేద్కర్ వర్ధంతి

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాలు పలుచోట్ల నిర్వహించారు. పలు కార్యాలయాలు, పలు సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

విజయవాడ : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో విజయవాడ రాణిగారి తోటలోని సుందరయ్య గ్రంథాలయం వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు గుండిమెడ క్రాంతి కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ మతోన్మాద శక్తులను పారదోలటమే అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళని,కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ బిజెపి ప్రభుత్వం దళితులు, మైనారిటీల మీద దాడులు చేస్తున్నారన్నారు. సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడాలని, ఇదే అంబేద్కర్‌కు ఇచ్చేఘనమైన నివాళని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు ఎం.శ్రీనివాసరావు, శేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరరావు, ఆదాం,మోహనరావు, బాల తదితరులు పాల్గొని నివాళులర్పించారు. **విజయవాడ :** విజయవాడలోని మాచవరం ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. 'వాకర్స్ అసోషియేషన్ సభ్యులు, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రాజారావు, అసోషియేషన్ అధ్యక్షులు సుబ్బారావు అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి నివాళి అర్పించారు. సభ్యులు పి.ఆర్.రెడ్డి, నాగరాజు, రాఘవులు, జగదీష్, జి.అమృతరావు, జి.నటరాజు (కెవిపిఎస్), వరప్రసాగారు, డాక్టర్ 'మహబూబుసుబానీ, ఎం.సుబ్బారావు, లాయర్ కోటేశ్వరరావు, పి.రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో తోపుడు బండ్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి సిఐటియు - ఐద్వా ఆధ్వర్యంలో సిఐటియు సినియర్ నాయకులు ఎ.విఠల్‌రావు నివాళులు అర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ పార్వతి, కె బేబీ సరోజిని, హాకర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ జి.రమణమ్మ, కోశాధికారి నవీన్ పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ, బి.కాలనీలో, బి. ర్. డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఎపి ఎస్ఇబి ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్ ఎన్టీటీపీఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. డాక్టర్ ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ టి.నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ మాజీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్ పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** టిడిపి 49వ డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న ఆధ్వర్యంలో చిట్టినగర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తూ పేదలకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు కొడవటి కంటి విక్టోరియా, ఆళ్ల బాలాజీ, నాగబాబు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** సమతా సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా విజయవాడ నగరంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమతా సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ ఏసు పోగు నాగేశ్వరావు , సమతా సైనిక్ దళ్ మహిళ అధ్యక్షురాలు కొమ్మని కవిత పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. **నందిగామ :** నందిగామ కాకాని నగర్ ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆమె నివాళులర్పించారు. **తిరువూరు :** తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి మోతిలాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాకాదాని లక్ష్మీనారాయణ, గౌసుద్దీన్, సీనియర్ న్యాయవాదులు రాజవరపు శ్రీనివాసరావు, అత్తులూరి శ్రీనివాసరావు, మర్సకట్ల కుమార్, గోగిరెడ్డి కృష్ణారెడ్డి, కనపర్తి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **వీరులపాడు :** మండలం కేంద్రంలోని జుజ్జూరులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండల స్థానిక అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్థానిక పట్టణ వైసిపి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. **మైలవరం:** పాత యూనియన్ బ్యాంకు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం, వైసిపి, జనసేన నాయకులు నివాళులు అర్పించారు. స్థానిక మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి, వైసిపి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని సత్యనారాయణపురంలో గల సాయిబాబా గుడి సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **వీరులపాడు :** జుజ్జూరు గ్రామం సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జుజ్జూరులోని పంచాయతీ కార్యాలయం వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంద వసంత (పుల్లమ్మ) పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్‌డి రాష్ట్ర కో ఆర్డినేటర్ జల్లి కార్లమార్క్స్ అధ్యక్షత వహించారు. **కంచికచర్ల :** చెవిటికల్లు రోడ్డు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త యం వజ్రయ్య పూలమాల వేసి నివాలులర్పించారు.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్టూరు రవిబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,సూదుల పూర్ణ నారిశెట్టి శ్రీనివాసరావు గోగినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విజయవాడలోని ప్రభుత్వ కళాశాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

విజయవాడలోని సుందరయ్య గ్రంథాలయం వద్ద నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

మచిలీపట్నంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్ : ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నం లోని రాజు పేట మగ్గాలు కాలనీలో కెవిపిఎస్ ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ వ్యాప్తంగా వివిధ రాజ్యాగాలను అధ్యాయనం చేసి భారతదేశంలో కులాలు, మతాలు, మతాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకుడు అన్నారు. భారత దేశ సార్వభౌమాధికారాలను మేళవించి గణతంత్ర ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అన్నారు. భారతదేశంలో సనాతన ధర్మానికి కుల వ్యవస్థకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడని ఆయన్ని కొనియాడారు. కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడాలి శర్మ మాట్లాడుతూ ప్రపంచంలో 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. అదే కాకుండా సోవియాట్ రష్యా తర్వాత భారతదేశంలో స్త్రీ పురుషులందరికీ సమాన ఓటు హక్కు కల్పించిన మహనీయుడని ఆయన కొనియాడారు. రాజ్యాంగంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని ఆయన ఈ రాజ్యాంగం ద్వారా అవకాశాలు కల్పించారు అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం,టి చంద్రపాల్,సిహెచ్ జయరావు, కే సుజాత, సిహెచ్ విజయలక్ష్మి, బి భవాని ,వై గాంధీ,కల్లు వసంతరావు, డి నాగారావు, కల్లు భాను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలం ముస్తాబాద్ దళితవాడలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. బిజెపి చేస్తున్న మోసాలను ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉయ్యూరు శ్రామిక భవనంలో ఆయన చిత్రపటానికి లాయర్ సదర్ల ప్రసాదరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ డి మురళీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం తోనే ప్రజలకి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మది గోపాలు, బుల్లియ శేషు రంగారావు సిపిఎం పార్టీ నాయకులు బి రాజేష్ బి కీర్తి రత్నం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) :** బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సభ్యుడు బర్రె లెనిన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గన్నవరం మండలం ముస్తాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ఉయ్యూరు మండలంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

బెల్‌లో ఉద్యోగానికి కెయు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో నవంబర్ 21న ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించగా కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల నుండి దాదాపు 350 మంది ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరయ్యారు. బెల్ కంపెనీ ట్రైనీ ఇంజనీర్‌గా కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని సి.కావ్య ఎంపికైనట్టు భారత్ ఎలక్ట్రానిక్స్ (బెల్ కంపెనీ) ప్రతినిధులు తెలియజేవారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఆర్ విజయకుమారి ఈ విషయాన్ని వర్శిటీ అధికారుల దృష్టికి తీసుకురాగా ఉపకులపతి ఆచార్య ఆర్. శ్రీనివాసరావు, రెక్టార్ ఆచార్య ఎం బసవేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె. శోభన్ బాబు అభినందనలు తెలియజేశారు.

కెసిపిలో చెరకు క్రషింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేసీపీ చక్కెర కర్మాగారంలో ప్రస్తుత సీజన్కు చెరకు క్రషింగును శుక్రవారం యూనిట్ హెడ్ వై. సీతారామదాస్ పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ సంవత్సరం 3 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు తట్టుకునే సామర్థ్యం చెరకు పంటకు ఉన్న పరిస్థితుల్లో వాణిజ్య పంట చెరకు ఎక్కువగా సాగుచేసి లబ్ధి పొందాలన్నారు. రైతు ప్రయోజనాల కోసం కేసీపీ యాజమాన్యం కట్టుబడి ఉందని, రానున్న సీజన్కు ఎక్కువ విస్తీర్ణంలో రైతులు చెరకు సాగు చేయాలని కోరారు. రైతు నాయకులు ఎస్వీ కష్ణారావు, రత్నగిరిరావు, తిమ్మారెడ్డి, కేసీసీ కేన్ జీఎం పున్నారావు, డీజీఎం వెకంటేశ్వర్లు, చంద్రబాబు, వసంతరావు, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : కాటూరు గ్రామపంచాయతీ పరిధి రాజుపేటలో ఆదివారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాజుపేటలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు తెలియ చేశారు. కేంద్ర సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్రమంత్రులు కొల్లురవీంద్ర, కొలుసుపార్థసారథి, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, ఎంపీ బాల శౌరి, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వర్లకుమార్ రాజా, రత్నా గ్రూప్ చైర్మన్ వెంకటేశ్వర్లు రాజు, పలువురు ప్రముఖులు ఈకార్యక్రమానికి హాజరవుతున్నట్టు నిర్వావాకులు రామలింగరాజు, అప్పలరాజు, కుటుంబరాజు, కళ్యాణరాజు, శ్యామలా దేవి తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో కొడాలి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొడాలి రామమోహనరావు సహకారంతో వందమంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లయన్ ఎన్ వి ఎస్ వి ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు రామకష్ణ, మోహనరావు, విజయ్ పరంధామయ్య, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వసతి గృహాల మరమ్మతులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలోని 10 ప్రభుత్వ వసతి గహాల మరమ్మతులకు రూ 75.49 లక్షల నిధులు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డు1 బాలుర వసతి గహానికి రూ 4.57 లక్షలు, అవనిగడ్డ-2 బాలుర వసతి గృహానికి 4.47 లక్షలు, అవనిగడ్డ బాలికల వసతి గృహానికి రూ 5.7.1 లక్షలు, కోడూరు బాలికల వసతి గృహానికి రూ 6.96 లక్షలు, మోపిదేవి బాలికల వసతి గృహానికి3.77 లక్షలు, నాగాయలంక బాలికల వసతి గృహానికి 3.12 లక్షలు, చల్లపల్లి బాలికల వసతి గృహానికి రూ 6.18 లక్షలు, అవనిగడ్డ కళాశాల బాలుర వసతి గహానికి 7.89 లక్షలు, శ్రీకాకుళం బాలికల వసతి గహానికి 1.96 లక్షలు, చల్లపల్లి బాలురు వసతి గహానికి రూ 30.86 లక్షలు నిధులు మంజూరైనట్లు వద్ద ప్రసాద్ తెలిపారు.

ఘనంగా రామినేని పుట్టినరోజు వేడుకలు

వృద్ధులకు నిత్యావసర కిట్లు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రముఖ టిడిపి నాయకులు, కృష్ణా జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు రామినేని వెంకట కుటుంబ నరసింహారావు (కుటుంబయ్య)పుట్టినరోజు సందర్భంగా తోట్లవల్లూరు లైన్స్ క్లబ్ లో 50 మంది అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమంతో పాటు నిత్యవసర సరుకుల కిట్లు శుక్రవారం పంపిణీ చేశారు. కుటుం బయ్య స్వయంగా తన చేతుల మీదగా వద్ధులకు దుప్పట్లు, దుస్తులను పంచి భోజనాలు వడ్డించారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వి వి గురుమూర్తి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకర్, లయన్స్ ప్రతినిధులు కేక్ కట్ చేసి కుటుం బయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తన సొంత గ్రామమైన కుమ్మమూరులో కూడా గ్రామంలో అందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కుమార్ రాజా ఈ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. భారీఏర్పాట్లతో మండల టిడిపి అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, కుటుంబయ్య అభిమానులు మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

కస్తూరిబా మెమోరియల్ ఆసుపత్రి సందర్శన

ఆసుపత్రిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్, ఆసుపత్రి ఉద్యోగులు

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ వైద్యశాలల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లిలోని కస్తూరిబా మెమోరియల్ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని శాసనసభ్యులు ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ బుద్ధప్రసాద్ సందర్శించారు. ఆసుపత్రి అభివద్ధి సొసైటీ నిధులు రూ.లక్షా 32వేలతో కొనుగోలు చేసిన బ్లడ్ స్టోరేజ్ గది ఏసీ మిషన్, రెండు కంప్యూటర్లు, ఒక కంప్యూటర్ టేబుల్, రెండు కంప్యూటర్ చైర్లను ఆసుపత్రికి అందచేశారు. ఆసుపత్రిలో రోగుల కోసం చల్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సమకూర్చిన ఒక వీల్ ఛైరును అందచేశారు. ఇద్దరు బాలింతలకు సీ.హెచ్.సీ డైరెక్టర్ వరదా హరిగోపాల్ బహుకరించిన గొడుగులను ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆసుపత్రిలో ప్రసూతి వార్డు, చిన్నపిల్లల వార్డు, ఇన్ పెషేంట్ వార్డు సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, డైరెక్టర్ తోట కనకదుర్గ, డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ ఎం.పీ.ఎన్.వీ.రామకష్ణ, డాక్టర్ అవినాష్, జూనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

రైతు బజారు పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పురపాలక సంఘం వారు నందిగామ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ తనిఖీ చేయు నిమిత్తం పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్డులను కమిషనర్ రమణబాబు తనిఖీ చేశారు. అనంతరం చందర్లపాడు బస్టాండు దగ్గర గల రైతు బజారు తనిఖీ చేశారు. వ్యాపార దారులను రైతు బజారు ప్రాంగణంలో వారి దుకాణాలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించారు. రైతు బజారు ప్రాంగణంలో వ్యాపారం నిర్వహించే వ్యాపారస్తులు వారి వ్యాపార గుర్తింపు కార్డును దుకాణంలో ప్రదర్శించాలని వ్యాపారస్తులను ఆదేశించారు.

ఆరోగ్య కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - విజయవాడ : మగ ఆరోగ్య కార్యకర్తల (ఎంపిహెచ్‌ఎ మేల్)ను తొలగించకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు సిఐటియు జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వైద్య ,ఆరోగ్య శాఖలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో2001, 2002 సంవత్సరంలో జి. ఓ. నెం...217 , జి. ఓ.నెంబర్ 459 ద్వారా , 273, 1207 జి.ఓల ద్వారా వివిధ సంవత్సరాల్లో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా 1500 మందిని నియమించారన్నారు. 20 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నారని, ఏనాటికైనా రెగ్యులర్ అవుతాయన్న ఆశతో అర కొర వేతనాలతో అవి కూడా సకాలంలో రాకపోయినా ఇంతకాలం ఉద్యోగాలు చేసుకుంటు వస్తున్నారన్నారు. వీరిని తొలగించకుండా ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖామంత్రి, వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వారు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

తొలగించిన వంట ఏజెన్సీ

కార్మికురాలికి అవకాశం కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు హైస్కూల్‌లో అకారణంగా తొలగించిన మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ కార్మికురాలు కె..రమణమ్మను తక్షణమే వంట ఏజెన్సీ కార్మికురాలుగా అవకాశం కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా పాఠశాల వద్ద నిర్వహించారు. 23 సంవత్సరాలుగా మూలపాడు హైస్కూల్లో వంట ఏజెన్సీ కార్మికురాలిగా పనిచేస్తూ బిల్లులు రాని సమయంలో అప్పులు తీసుకొచ్చి పిల్లలకు అమ్మలాగా అన్నం పెట్టిన రమణమ్మను తొలగించడం దుర్మార్గపు చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ వేధింపులు కారణంగా తొలగించిన రమణమ్మను తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కొంచెం రాజేశ్వరి, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్.పార్వతి కె.బేబీ సరోజినీ, తొలగించిన వంట ఏజెన్సీ కార్మికురాలు కె.రమణమ్మ హెల్పర్స్ రాజేశ్వరి బుజ్జి సునీత, అంజమ్మ, సంధ్యారాణి మిడ్ డే మీల్ యూనియన్ ఉపాధ్యక్షులు పి.రాజేశ్వరి రాణి సిఐటియు సీనియర్ నాయకులు ఎ.విఠల్‌రావు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

పశువులకు గర్భకోశ నివారణ శిబిరం

ప్రజాశక్తి - వీరులపాడు : మండలం చౌటపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ నివారణ చికిత్స కేంద్రం నిర్వహించారు. శుక్రవారం పశుగణ అభివృద్ధి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు పాడి గేదెల రైతులతో కలిసి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ చికిత్సా కేంద్రం శిబిరంలో 25 మంది పాడి గేదెల రైతులు పాల్గొన్నారు. 45 గేదెలు ఐదు ఆవులు గర్భకోశ నివారణ చికిత్స కేంద్రంలో పాల్గొని పలు వ్యాధుల పట్ల ఇబ్బందులు గురవుతున్న పశువుల్ని పరిశీలించి నివారణ కావాల్సిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు రైతులతో మాట్లాడుతూ పశువులు పోషణ పలు జాగ్రత్తలు వారికి తెలిపారు. పరిశుభ్రమైన తాగునీరు అందించాలన్నారు. రోడ్డుపై ప్లాస్టిక్ వస్తువులు ఆవులు, పాడి గేదెలు తినడం వల్ల గర్భకోశ వ్యాధులకు గురవుతున్నాయని తెలిపారు. పోషణ యాజమాన్యం పద్ధతులు వారికి వివరించి ఎప్పటికప్పుడు స్థానికంగా ఉన్న పశువైద్యాధికారులకు పాడి



పాడి రైతులకు సూచనలిస్తున్న వైద్యులు

పశువులను పరిరక్షణలో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు నందిగామ డాక్టర్ మోహన్ వెస్లీ, సహాయ సంచాలకులు కె.రామకృష్ణమూర్తి, వీరులపాడు వైద్య అధికారి డాక్టర్ సుమతీ రెడ్డి, డాక్టర్ ఎం.మోహన్ కృష్ణ, పశువర్ధక సహాయకులు కె.రాజబాబు, గోపాల్ మిత్ర సిబ్బంది కె.భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ఔప్రజాశక్తి - ఎ.కొండూరు : గత ప్రభుత్వ హయాంలో వలంటీర్లు పనిచేసిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఎ.కొండూరులోని సిఐటియు కార్యాలయంలోని వాలంటీర్ల సమావేశం వలంటీరు శీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుతం అధికారుల్లో ఉన్న కూటమి ప్రభుత్వంలోని నాయకులు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వలంటీర్లను కొనసాగిస్తామని వారికి రూ.10వేలు చొప్పున చెల్లిస్తామని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా వారిని విధుల్లోకి తీసుకోకపోవడం మోసమేనన్నారు. వారిని విధుల్లోకి తీసుకునే వరకు సిఐటియు వారికి మద్దతుగా పోరాడుతుందఅన్నారు. ఈ సమావేశంలో సిఐటియు

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు వలంటీర్లు

మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, తోట పృథ్వీ, బి.చంటి, జి.నాగేశ్వరరావు, బి.రవి, బి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఒకు అందజేశారు.

ఆశ వర్కర్లకు పెన్షన్లు పునరుద్ధరించాలి : కమల

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆశ వర్కర్లకు నిలిపివేసిన వితంతు ఒంటరి మహిళా పెన్షన్లను పునరుద్దించాలని, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం యూనియన్ మండల కమిటీ సిఐటియు నాయకులు బెజ్జం భూషణం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు, గర్భిణులకు, పసిపిల్లలకు, నిరంతరం ఆరోగ్యపరమైన సేవలందించడంలో ఆశ వర్కర్ల కీలకపాత్ర పోషి పోషిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో సైతం, తమ ప్రాణాలను ఫణంగా పెట్టి, ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఆశ వర్కర్లు చేసిన కృషిని, ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రశంసించిందని తెలిపారు. జిల్లా కలెక్టర్

మాట్లాడుతున్నకమల

జోక్యం చేసుకుని అర్హులైన ఆశ వర్కర్లందరికీ ఒంటరి మహిళ, వితంతు పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు పుల్లమ్మ, ప్రసన్న, నాగమ్మ పాల్గొన్నారు.

1 గ్రాం గోల్డ్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని దుర్గాపురానికి చెందిన మేళం ఉదయభాస్కర్‌కి చెందిన 1.గ్రామ్ గోల్డ్‌షాపును ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కమలహాల్ సెంటర్లో కోటి జిమ్ము కింద ఏర్పాటు చేసిన ఈ షాపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పేరం సైదేశ్వర రావు, నకిరకంటి వెంకట్, వేదులాపురి సైదా, సూర సతీష్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ గురుకుల (బాలురు) పాఠశాలను నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థులతో మాట్లాడి వారికి గల సదుపాయాల గురించి తెలుసుకున్నారు. తరగతి గదులను, వసతి గదులను, బాత్రూంలను పరిశీలించియున్నారు. విద్యార్థులతో కలిసి ఆల్పాహారాన్ని తిన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్, ఫీజు వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : ఉన్నత చదువుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ప్రతిభావంతుడైన విద్యార్థికి లయన్స్ క్లబ్ అధినేత దంపతులు స్టడీకి సంబంధించిన మెటీరియల్స్‌ను వితరణ చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ సెట్‌లో 36వ ర్యాంకు సాధించిన తిరువూరుకు చెందిన విద్యార్థి గోనే సురేంద్ర ఆర్థిక పరిస్థితిని తెలుసు కున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు, వెంకటరమణ దంపతులు స్పందించారు. ఎంఎ లిటరేచర్ అండ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌కు సంబంధించిన పుస్తకాలు వితరణతో పాటు పీజీ డిప్లమా ఇన్ యోగాకు ఫీజును కూడా చెల్లించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కంచర్ల ముత్య ప్రసాద్, కొమ్మినేని రాజేష్ ఖన్నా, గంజా కృష్ణమోహన్, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జి.రంగారావు, నూతక్కి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి - విస్సన్నపేట : కొండపర్వ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ కొండపర్వ గ్రామ రెవెన్యూ పరిధిలో ఆర్‌ఎస్ నెంబర్ 472/1లో 208 ఎకరాల భూమి అటవీ గుట్టలు అని నమోదు కావడం వల్ల సాగుదారులకు హక్కు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ భూమిలో అటవీ గుట్టలు అని తొలగించి సాగుదారులు హక్కు కల్పించాలన్నారు. ఆర్‌ఎస్ నెంబర్ 298లో 1,200 ఎకరాలు భూమి ఉందన్నారు. దీనిలో 72 ఎకరాలు ఫారెస్ట్ భూమి కాగా మొత్తం సర్వే నెంబర్‌కు ఫారెస్ట్ అని ఉండటంతో అక్కడ రైతులు భూమికి ఏ హక్కు లేక ఎన్నో సంవత్సరం నుంచి సాగు చేసుకుంటున్నా హక్కు లేక సాగుదారులు ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం వెంటనే సర్వే చేయించి సాగుదారులకు న్యాయం చేయాలనితహశీల్దార్ లక్ష్మీ కళ్యాణికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొండ పర్వ సిపిఎం కార్యదర్శి కిషోర్,పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు మండలంలోని మునకుళ్లలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే

పలువురు అధికారులు

కొలికపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల దృష్టికి భూ సమస్యలపై అనేక ఫిర్యాదు రావడంతో ప్రభుత్వం ఈ రెవెన్యూ సభలను నిర్వహిస్తుందన్నారు. అధికారులు ప్రతి సమస్యను పరిశీలించి ఏ గ్రామంలో భూ సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ద్వామ పీడి రాము, ఏపీఓ మున్ని, తహశీల్దార్ లక్ష్మి, సర్పంచ్ సిరికొండ కుమారి ఉన్నారు. **కంచికచర్ల :** గొట్టుముక్కల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ జాహ్నవి అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుల్లిమల్లి రాజ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **వీరులపాడు :** రైతుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ హుస్సేన్ పేర్కొన్నారు. ఎల్లంకి గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు దీర్ఘకాలిక భూ సమస్యలుంటే లిఖితపూర్వకంగా అర్జీ అందజేయాలని, వెంటనే సమస్యను పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకునేవారు రెవెన్యూ అధికారులు తప్పులున్న దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు గ్రామ సర్పంచి హుస్సేన్ బి, ఎంపిటిసి సభ్యురాలు వేమిరెడ్డి కోటేశ్వరి గ్రామ నాయకులు చంద్ర సురేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు. **మైలవరం :** గ్రామాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలను ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ నిధి మీనా అన్నారు. మండలంలోని మొరుసుమలి గ్రామ సచివాలయంలో శుక్రవారం తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వం పారదర్శకత పాటిస్తుం దన్నారు. రైతుల వద్దకు అధికారులు వచ్చి వారి భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరి స్తారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగిం చుకోవాలని కోరారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూములకు సక్రమంగా పట్టాలు అందకపోయినా లేక భూములు చూపించకపోయినా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారిని లావణ్య కుమారి, రెవిన్యూ సిబ్బంది రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి గ్రామంలో సర్పంచ్ జమలయ్య అధ్యక్షతన రెవిన్యూ సదస్సు కు రైతులు, మండల స్పెషల్ ఆఫీసర్ పి.బాలాజీ కుమార్, తహశీల్దార్ జె.సుశీలదేవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య విఆర్‌ఓ, సర్వేయర్, వివిధ శాఖల అధికారులు, నాయకులు నాదెండ్ల చెన్నకేశవరావు (కేషిబాబు), బెల్లంకొండ రాజబాబు హాజరయ్యారు. పట్టాదారు పాసుపుస్తకముల కొరకు 10 అర్జీలు . సర్వే కొరకు 7 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయం

• పలుచోట్ల ఘనంగా వర్ధంతి వేడుకలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం కలెక్టరేట్ విసీ హాలులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత ఆశయాలు అనుసరణీయమని, ఆయన భారత జాతికి చేసిన సేవలు కొనియాడారు. డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, కలెక్టరేట్ ఏవో, వివిధ సెక్షన్ల సూపర్నెంట్లు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం, ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేస్వరరావు, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వైకె సుందర కష్ణ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య డా.వీర బ్రహ్మాచారి,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం అసెంబ్లీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ , పిసిసి సభ్యులు కోక ఫణి భూషణ్ కొడమంచిలి చంద్రశేఖర్ చిలుకోటి ప్రసాద్ నల్లబోలు శామ్యూల్, గోళ్ళ సుబ్బారావు తదితరులు నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడల చౌదరి, మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ పాల్గొన్నారు. అలాగే స్థానిక నోబుల్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ ఎస్ జె ఎర్నెస్ట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మహిళా పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీసా వెంకటశ్వరరావు ముఖ్య అతిధిగా విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు,అధ్యాపకులు, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కామయ్యతోపు సెంటర్లో తాడిగడప మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ్రు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర్ బాబు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉస్తల ప్రభావతి, అంగిరేకుల మురళి, మాదు శోభన్, కాట్రగడ్డ లీల, మేడసాని రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిగడప మున్సిపాలిటీ తాడిగడపలో అంబేద్కర్ విగ్రహానికి పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.**ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు అధ్వర్యంలో ఏపి ఎన్‌జివోస్ తాలుక యూనిట్ కార్యదర్శి గోగులమూడి రాజేంద్ర ప్రసాద్, సిపియం, బిజెపి నాయకులు ఆర్‌సిపి రెడ్డి, అంగడాల సతీష్‌లు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మెండా కిరణ్‌కుమార్, తాళ్ళూరి డాల్ఫిన్, బెజ్జం సువర్ణరాజు, మెండు జోజిబాబు, దోనే కోటిబాబు, సాదే విజయకుమార్ పాల్గొన్నారు. అలాగే స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెలే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, మాజీ ఎమ్యెల్యే రావి వెంకటేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళింగ కార్పోరేషన్ డెరెక్టర్ మజ్జాడ నాగరాజు, పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే స్థానిక కోతిబొమ్మ సెంటర్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖులు వెంపటి సైమన్, నాయకులు మామిళ్ళ ఎలీషా, అత్తాటి సాల్మన్, గంధం సైమన్‌బాబు పాల్గొన్నారు.అలాగే స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో ఎస్సీఎస్టీ అసోసియేషన్ పి.పి రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్‌టిసి డిఎం జి.రాజేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌టిసి సిఐ సత్యనారాయణ, సుపరింటెండెంట్ శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు మధన్‌మోహన్, డియం రావు, ఇమ్మానియేలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ జగజీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు పూల దండలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు బండే రాఘవ, మండలి రామ్మోహన రావు, షేక్ బాబావాలి, మొగల్ మురాద్, కూనప రెడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు. వైసిపి పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య, గ్రామ మాజీ సర్పంచ్ నలుకుర్తి పద్విరాజు పూలదండలు వేసి నివాళులర్పించారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మండల దళిత నాయకులు,వారా పాపారావు, ఈదా కొండయ్య, నాగేంద్రం, దారం నిరంజనరావు, వెంకటేశ్వరరావు, బండి ప్రసాద్ పూలమాలల వేసి నివాళులర్పించారు. అలాగే మండల వైసిపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ కోటప్రోలు నాగు, మెరుగు మాల రంగారావు, రాజు, చేపట్టిన నందీశ్వరరావు పాల్గొన్నారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ విజయసారథి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అలాగే శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల నందు ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జి గోపాలరావు, ఏవో ఎండి ఇమ్రాన్, ఎంఈఓ, ఎండిఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.**ప్రజాశక్తి ఉయ్యూరు :** మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలు, విగ్రహాల వద్ద పలువురు నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటంవద్ద ఎంపీడీవో శేషగిరిరావు, ఏఓ లోయ శివశంకర్, ఈఓ పీఆర్డీ కోటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** దండు వీరయ్య ఆధ్వర్యంలో స్థానిక తీన్ మూర్తి చౌక్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వర్గీకరణ అమలు చేయాలని ఆందోళన చేశారు. న్యాయవాదులు అమర్తల సోమేశ్వర రావు, రామకురి ప్రకాశ రావు, లోకం వెను బాబు, గారపాటి రవి, రమిసెట్టీ విమల్ కుమార్ పాల్గొన్నారు.అలాగే గన్నవరం దళితవాడలో అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు రాచేటి మురళి పూలు వేశారు. దళిత నాయకులు పాల్గొన్నారు. ఎంజల విజయకుమార్ ఆధ్వర్యంలో గన్నవరంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

పూలమాలలు వేస్తున్న కలెక్టర్ డికె బాలాజీ


కంకిపాడు మండలంలో...

గుడివాడలో...

అవనిగడ్డ మండలంలో నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాటూరు పిహెచ్సి వైద్యాధి కారిణి హేమ తెలిపారు. మండలంలోని బోళ్లపాడు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా చిన్నారులకు ఎత్తు బరువులు తీయించిన తర్వాత వారికి అందించాల్సిన పౌష్టిక ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లా డుతూ చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలన్నారు. ప్రతిచిన్నారి ఎత్తుకు తగిన బరువు కలిగి ఉండాలని అందుకు గాను పట్టికలో సూచించిన విధంగా ఆహారాన్ని ఇతర పదార్థాలను అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు దీనికి తోడు ఐసిడిఎస్ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు లబ్ధిదారులైన చిన్నారులు బాలింతలు గర్భవతులు స్వీకరిం చాలన్నారు. వృథా చేయకుండా లబ్ధిదారులు ఉపయోగించడం ద్వారా తల్లి బిడ్డ క్షేమం ఆరోగ్యానికి దోహదంగా పౌష్టికాహారం ఇస్తుందని వివరించారు. కార్యక్రమంలో బోల్లపాడు వెల్నెస్ సెంటర్ సిహెచ్ఓ శివకష్ణ అంగన్వాడీ కార్యకర్త ఎస్ ఇందిరా ఆశా కార్యకర్త సుజాత గర్భవతులు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.

విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కామినేని అచ్యుతబాబు ఆర్ధిక వితరణ తో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని పెంజెం డ్ర హైస్కూలోని 12 మంది విద్యార్థులకు, డోకిపర్రు హైస్కూల్లోని 27 మంది విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా లయన్ యన్ వివిఎస్‌వి ప్రసాద్ పాల్గొనగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు పరంధామయ్య, బొప్పన శివప్రసాద్, వి శివప్రసాద్ , ప్రధానోపాధ్యాయులు నాగబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత

ప్రజాశక్తి-మోపిదేవి : బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథక లో భాగంగా శుక్రవారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల పరిధిలోని రావి వారి పాలెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల ఆధ్వర్యంలోని వ్యవసాయ కళాశాల, బాపట్ల అగ్రికల్చర్ రావెప్ విద్యార్థినీలు, గ్రామ సచివాలయం నుండి. రైతు భరోసా కేంద్రం వరకు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి రోడ్లను, చుట్టు పక్కల పరిసరాలను శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, బాపట్ల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య పాల్గొన్నారు. డాక్టర్ - బి. యార్ .అంబేద్కర 67 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర గారి చిత్ర పటానికి వ్యవసాయ అధికారి హెప్సిబా రాణి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు మౌనిక పూలమాలలు వేసి నివాళాలు అర్పించారు.

షష్టి మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, తనయుడు, కోడలు మండలి వెంకట్రామ్ సాయి సుప్రియ దంపతులు విచ్చేయగా వారికి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ తరపున ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ బ్రహ్మత్వంలో నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ నేతత్వంలో వేద పండితులు స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించారు. ఈ సందర్భంగా గర్భాలయంలో స్వామివారిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆలయ మర్యాద ప్రకారం ఆశీర్వచనం పలుకగా, సూపరింటెండెంట్ బొప్పన సత్య నారాయణ సత్కరించి స్వామివారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, కూటమి నాయకులు రావి రత్నగిరి, కోనేరు చంద్రమౌళి పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-గన్నవరం : హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో మానసిక వికలాంగులకు చేస్తున్న సేవలు అద్భుతమని గన్నవరం మండల లీగల్ సర్వీస్ అధారిటీస్ చైర్మన్ జస్టిస్ కె.జయలక్ష్మి అన్నారు. కృష్ణా జిల్లా లీగల్ సర్వీస్ అధారిటీస్ అదేశనుసారం ప్రకారం గన్నవరం మండల లీగల్ సర్వీస్ అధారిటీస్ వారు మండలంలో ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రంలో శుక్రవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. గన్నవరం మండల లీగల్ సర్వీస్ అధారిటీస్ చైర్మన్ జస్టిస్ కె.జయలక్ష్మి క్యాంప్ ప్రారంభించి మాట్లాడుతూ గన్నవరం ప్రాంతంలో వికలాంగులకు స్పందన వంటి సంస్థ స్థాపించి ఉచితంగా సేవలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇలాంటి మరిన్ని సంస్థలు రావాలని ఆమె అన్నారు.ఎ ంతో మానవత్వంతో మానసిక దివ్యాంగులకు చేస్తున్న సేవలను చూసి సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో పెద్దవుటపల్లి పి.హెచ్.సి డాక్టర్ సూజత గారు నర్స్ రోజిలిన్,రజిని, ఆశాలు రాణి,పుణ్యావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అల్తాఫ్ బాబాను కలిసిన విదేశీయులు

సయ్యద్ షాబుఖారి ఆస్థానం పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణంలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా ఆస్థానాన్ని శుక్రవారం అమెరికా నుండి వచ్చిన విదేశీయులు జాన్ మోరార్, మైఖేల్ సందర్శించారు. హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా నిత్యాన్నదాన లంగర్ ఖానా నిర్వాహకులు అల్తాఫ్ బాబా వారిని సాదరంగా ఆహ్వానించారు. నిరంతరం జరుగుతున్న అన్నదాన కార్యక్రమ నిర్వహణను వారికి వివరించారు. అనంతరం స్వయంగా విదేశీయులు అన్నదానం చేశారు. వారు కూడా అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అల్తాఫ్ బాబాపై ప్రశంసలు కురిపించారు. పేదలకు ఆయన చేస్తున్న సేవలను తమ దేశంలో కూడా చేస్తామని తమకు మార్గ నిర్దేశం చేసేందుకు అల్తాఫ్ బాబాను అమెరికా రావలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ చైర్మన్ డైరెక్టర్ మొగులూరి ఎలీషా, పట్టణ ప్రముఖులు తోటకూర రామారావు, మోసిన్ సేట్, స్థానిక ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇసుజు మోటార్స్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'ను ఈ నెల 9 నుండి ప్రారంభిస్తున్నట్లు సంస్థ ఇంఛార్జి కె.ప్రతాప్ తెలిపారు. నగరంలోని ఇసుజు షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇసుజు డి-మాక్స్ పికప్‌లు, ఎస్వియూల శ్రేణి కోసం రూపొందించబడిన ఈ సేవా శిబిరం దేశవ్యాప్తంగా ఉన్న ఇసుజు వాహన యజమానులందరికీ అనేక రకాల ఉత్తేజకరమైన ప్రయోజనాలు అందిస్తుందన్నారు. నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుందని తెలిపారు. ఇసుజు కేర్ చొరవ, మాన్‌సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్‌లలో ఈ నెల 9 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కాలంలో, కస్టమర్‌లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో బాయ్స్ హైస్కూల్‌లో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ఈనెల 3న బాలచైతన్య స్ఫూర్తి ఆటలు పోటీలను నిర్వహించారు. ఈ ఆటలు పోటీలు ఈ రోజు సాయంత్రంతో ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బహుమతులంద జేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మరియు కూటమి నాయకులు, వివిధ స్కూల్స్‌కి చెందిన వ్యాయామ ఉపాధ్యా యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బాలచైతన్య స్ఫూర్తి' ఆటల పోటీల్లో నాగార్జున హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జూనియర్ బాలుర కబడ్డీలో మొదటి బహుమతి, సీనియర్ గర్ల్స్ షటిల్‌లో మొదటి ప్రైజ్ సాధించి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)చే బహుమతులు అందుకున్నారు. బహుమతులు పొందిన టీమ్‌లను, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీనివాస్‌లను స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్, స్టాఫ్, స్టూడెంట్స్ అభినందనలు తెలిపారు.

విజేతలకు బహుమతులందజేసిన ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య

అయోడిన్ రుగ్మతలపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అయోడిన్ రుగ్మతలు, వాటికి సంబంధించిన రుగ్మతల మీద ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మూలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ యామీమ్ మాట్లాడుతూ అయోడిన్ లోపాలు వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు వివరించారు. పిల్లల మీద, బాలింతలు గర్భిణుల్లో అయోడిన్ లోపం వల్ల ఏర్పడే రుగ్మతలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అయోడిన్ విటమిన్ శరీరానికి మానవ దేహానికి చాలా అతి ముఖ్యమైన విటమిన్ అని దీని లోపం వల్ల అనేక రుగ్మతలు పిల్లల్లో సరైనటువంటి మానసిక ఎదుగుదల లేకపోవడం, మానసిక ధైర్యం లేకపోవడం, మానసిక అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. బాలింతలైనటు వంటి వారు సరైన మోతాదులో అయోడిన్ తీసుకోకపోవడం వల్ల పుట్టబోయే బిడ్డకు కూడా అవయవలోపం ఏర్పడి పుట్టే అవకాశం ఉందన్నారు. దీనివల్ల గాయిటర్ వ్యాధి ప్రతి 100 మందిలో రెండు ముగ్గురు బారిన బాధపడుతున్న దానికి ముఖ్యమైనటువంటి కారణము అయోడిన్ లోపమని తెలిపారు. సంస్థ జిల్లా కోఆర్డినేటర్ టి.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆయోడేన్ లోపం మీద ప్రజలకు అవగాహన కల్పించి కల్పించే కార్యక్రమాలు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ వారి ద్వారా జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలు కళ జాత కార్యక్రమాలు నాటకాలు, వీధి నాటకాలు, నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు టి.డి.రాక్ ఫెల్లర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐజిడి సిబ్బంది కె బేబీ రాణి, వి సాంబశివరావు, వి స్వప్న, సీత మహాలక్ష్మి, టి.గౌతమీ పాల్గొన్నారు.

పెద్ద బీడు భూములకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : మండల కేంద్రమైన ఎ.కొండూరు గ్రామపంచాయతీ పరిధిలోని పాత కొండూరుకు చెందిన దళితులు సాగు చేసుకుంటున్న పెద్ద బీడు భూములకు పట్టాలివ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. పాత కొండూరులోని ఆర్ఎస్ నెంబర్ 173లో సుమారు 130 మంది దళిత రైతులు వ్యవసాయ భూములను సాగు చేసుకుని 50 సంవత్సరాలుగా జీవిస్తున్నారని రైతులకు ఇప్పటివరకు ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు ఆ భూములను ఆన్‌లైన్ కూడా చేయడం లేదని దీంతో ఆ రైతులకు ప్రభుత్వం నుంచి రావలసిన ఎటువంటి రైతులు అందడం లేదని అన్నారు. గత 10 సంవత్సరాలుగా అసైన్డ్ భూములుగా ఉన్న ఈ భూములపై తమకు హక్కులు కల్పించాలని దళిత రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు వీరి మొర ఆలకించడం లేదని అన్నారు. ప్రభుత్వం రైతులకు పట్టాలు

రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న వెంకటేశ్వరరావు

మంజూరు చేసి పాసుబుక్కులు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఎ.కొండూరు గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో పాత కొండూరుకు చెందిన రైతులు సిపిఎం మండల కార్యదర్శి పి.ఆనందరావు, రైతులు వి.వెంకటేశ్వరరావు, వి.వెంకాయమ్మ, వి.సుందరరావు, తదితర రైతులు తహశీల్దార్ ఆశయ్యకు వినతిపత్రం అందజేశారు.

ఉన్నత చదువు, అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని మక్కపేటలో 'గ్రామీణ పని అనుభవ కార్యక్రమం'లో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవ పథకాన్ని నిర్వహించనున్నారు. ఇందులో రెండో రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, డాక్టర్ వి.సీతారామ్ బాబు, మక్కపేట గ్రామ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకుల విద్యార్థులకు ఉన్నత చదువులపై, అవకాశాలపై అవగాహన కల్పించారు. బాపట్ల కళాశాల విద్యార్థులు హైస్కూల్ పిల్లలకు క్విజ్ పోటీ నిర్వహించగా విజేతలకు అధ్యాపకులు బహుమతులందజేశారు.

325 టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం మండలంలో ఇప్పటివరకు రైతుల నుండి 325 టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ సతీష్ పేర్కొన్నారు. జిల్లా వనరుల కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎంసిలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం, పొందుగుల గ్రామంలోని ఆర్ఎస్‌కెలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం అధికంగా ఉన్న అమ్మదలచిన రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు అందించేందుకు సివిల్ సప్లై డిపార్ట్మెంట్ నుంచి 100 పట్టాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. డిడిఎ మాధవిలత, ఎడిఎ మోనిషా, ఎడిఎ ఆర్.శ్రీనివాసరావు, ఎంఎఒ సంధ్యారాణి, డిసిఎంఎస్, పిఎసిఎస్ సిబ్బంది, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

సౌమ్యను సన్మానిస్తున్న దృశ్యం

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ విద్యానగరం చర్చి కౌన్సిల్స్ పాస్టర్స్ సెమీ క్రిస్మస్ వేడుకలో కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతు బిషప్ తండ్రిని కలవడం చాలా సంతోషమన్నారు. నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గలలో ఉన్నటువంటి డేనరీ పాస్టర్ లందరిని ఈ సెమీ క్రిస్మస్ వేడుక లో ఒకే వేదికపై కలవడం సంతోషకరమని అన్నారు.

ఆటో వర్కర్లకు బ్యాంక్ రుణాలివ్వాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మైలవరం స్టాండ్ ఆటోడ్రైవర్స్ సర్వ సభ్య సమావేశం ఇబ్రహీంపట్నం కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవన్‌లో ఆటో యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ ఆటో వర్కర్స్‌కు బ్యాంక్ రుణ సదుపాయం కల్పించాలని, సరైన బడుగులు లేక కీస్తీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఆటో డ్రైవర్స్ సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఇంటర్, డిగ్రీలు చదివి సరైన ఉద్యోగాలు లేక ఆటో డ్రైవనేకలగా జీవనం సాగిస్తున్నారని ఎలాంటి ప్రోత్సాహం లేక ఆటో కిరాయిలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బ్యాంక్ రుణ సదుపాయం కల్పించి కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు.

మదర్ థెరిసా ట్రస్ట్ సాయం

ప్రజాశక్తి - మైలవరం : తల్లిదండ్రులు లేని నిరుపేద పెళ్లి కూతురికి మైలవరానికి చెందిన మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ వారు చేయూతనిచ్చారు. జి.కొండూరు మండలం జి.కొండూరు గ్రామానికి చెందిన పజ్జూరు మణి చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోవడంతో పెద్దమ్మ, పెదనాన్నల వద్ద పెరిగింది. ఈనెల 11న వివాహం జరగనుండగా ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగా ఉండటంతో విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ కోయసుధ రూ.21 వేల విలువగల వంట సరుకులను పెళ్లి కుమార్తె బంధువులకు అందజేశారు. శుక్రవారం మైలవరంలోని ట్రస్ట్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ట్రస్ట్ వారిని అభినందించారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్. అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఈ 'బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" 15వ తేదీన ఏప్రిల్ 2002లో స్వర్గీయ బళ్ళారపు రాజారావ్ , 11 మంది ట్రస్టీలతో ప్రారంభించారన్నారు. ఈ సంఘ సంస్కర్త దృష్టిలో ఎస్సి ఎస్టీలలోని పేదరికంతో మగ్గుతున్న వారికి ఆర్థిక సాంఘీక పరిస్థితులను పురోగమించడానికి కావలసిన సహాయ సదుపాయాలను నెలకొల్పే ప్రధాన భుమికగా ఎంచుకున్నామన్నారు. అభివృద్ధి చెందవలసింది ఎంతో ఉందన్నారు. కొన్ని వర్గాలు (కులాలు) రిజర్వేషన్లు ఉపయోగించుకొని బలపడి, ఒకరినొకరు దూషించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.సుబ్రహ్మణ్యం, కందుల సుధాకర్, నత్త బాలాజీ, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

'భీమా' వార్షికోత్సవ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత విశ్వసనీయ జ్యువెలరీ బ్రాండ్‌లలో ఒకటైన భీమా, తమ విజయవాడ స్టోర్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు షో రూం ఇంఛార్జి కె.ఫణి తెలిపారు. ఎం.జీ.రోడ్డులోని షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్రత్యేకంగా మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రత్యేకమైన వార్షికోత్సవ ఆఫర్‌లను అందిస్తోంది. అన్నారు. ప్రతి గ్రాము బంగారంపై రూ.500 వరకు తగ్గింపు, వెండిపై కిలోకు రూ.5వేల వరకు తగ్గింపు, వజ్రాలపై క్యారెట్‌కు ఫ్లాట్ రూ.7వేలు క్యాష్ బ్యాక్, రూ.1 లక్ష వరకు విలువైన ఉచిత బహుమతి కార్డ్‌ను పొందవచ్చున్నారు. అదనంగా ఈ వార్షికోత్సవ వేడుక సమయంలో షోరూమ్‌ను సందర్శించే కస్టమర్‌లు ప్రత్యేక లక్కీ డ్రాలో పాల్గొనే అవకాశం ఉంటుంది. అన్నారు ప్రతిరోజూ రెండు అప్రిలియా స్కూటర్లను గెలుచుకునే ఉత్తేజకరమైన అవకాశం ఉందని తెలిపారు.

విజేతల ప్రకటన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శామ్‌సంగ్ వార్షిక ఫ్లాగ్‌షిప్ క్యాంపస్ ప్రోగ్రామ్ ఎడ్జ్ (ఎంపవరింగ్ డ్రీమ్స్ గెయినింగ్ ఎక్సలెన్స్) 9వ ఎడిషన్ విజేతలను ప్రకటించినట్లు సంస్థ ఇంఛార్జి ఎం.మనీష్ తెలిపారు. నగరంలోని శామ్సంగ్ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సంవత్సరం, టాప్ టైర్ బి స్కూల్స్, ఇంజనీరింగ్ కాలేజీలు, డిజైన్ స్కూళ్లతో సహా 40 ప్రముఖ క్యాంపస్‌ల నుండి 15 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. గురుగ్రామ్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో శామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ అండ్ సిఇఒ జెబి పార్క్, శామ్‌సంగ్ ఇండియాలోని ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎక్స్ఎల్ఆర్ఐ జంషెడ్‌పూర్‌కి చెందిన ఆర్ఎస్పీ టీమ్ సీజన్ 9లో జాతీయ విజేత టైటిల్‌ను కైవసం చేసుకుంది అన్నారు. ప్రాంజలి భాటియా, సిద్ధార్థ ద్వివేది, రోహన్ భరద్వాజ్ రూ.4.50లక్షల నగదు బహుమతిని, శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు, శామ్‌సంగ్ నుండి ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్‌లను పొందారన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.